






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 13, జూలై, 2025




## అన్నదాతలకు బాసటగా
# మంత్రి "తుమ్మల"

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల పరవళ్ళు
- సాగునీరు లేక ఎండుతున్న పంటలు
- సాగర్ నీటి విడుదలకు కొంతమేర ఆలస్యం
- సీతారామ ప్రాజెక్టు నుంచి నీరు విడుదలకు మంత్రి ఆదేశం
- మంత్రి ఉత్తమ్ తో మాట్లాడిన మంత్రి తుమ్మల
- రెండు జిల్లాల కలెక్టర్లకు నీటి విడుదలకు కీలక ఆదేశాలు
- మంత్రి తుమ్మలకు జేజేలు పలుకుతున్న రైతులు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందక నారుమల్లు, పొలాలకు ఎండిపోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి రైతన్నలకు కొండంత భరోసాగా నిలిచారు.

2లో



## ఆరోగ్యకరమైన
## మొక్కలు పెంచడం
# లక్ష్యంగా చర్యలు..

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం, జూలై -12 : వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగ పడే మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్ధ విక్రమ్ సింగ్‌లతో కలిసి శనివారం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్ వై.ఎస్సార్ నగర్‌లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 2 ఎకరాల స్థలంలో ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటారు.

2లో



## పట్టణ పేదలకు, శ్రామికులకు
# ఎర్ర జెండానే అండ

- వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న చరిత్ర సిపిఐది
- పాల్వంచ సమగ్రాభివృద్ధి, పారిశ్రామికీరణలో సిపిఐ పెద్దన్న పాత్ర
- నియోజకవర్గ అభివృద్ధి పార్టీ మరింత విస్తరణకు తోడ్పడాలి
- జిల్లా, రాష్ట్ర మహాసభలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ఉల్లాసంగా సిపిఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- పట్టణ పేదలకు, శ్రామికులకు ఎర్ర జెండానే అండ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక లారీ అసోసియేషన్ హాల్ నందు సీపీఐ పాల్వంచ పట్టణ 19వ మహాసభ నిర్వహించారు. తొలుత మహాసభలు ప్రారంభం సూచికగా సీపీఐ జిల్లా కార్యదర్శి %హాఖ% సాబీర్ పాషా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో కూనంనేని మాట్లాడుతూ వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న చరిత్ర సీపీఐ కు ఉందని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు.

2లో

## రైతుకు ఆదాయం వచ్చే పంటల
# సాగుపై దృష్టి సారించాలి

- నాణ్యమైన పామాయిల్ మొక్కలను మాత్రమే రైతులు నాటేలా చర్యలు
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



6లో

## అదుపు తప్పి... విద్యుత్ స్థంభంను
# డీకొట్టిన కారు...

- తీగలు తెగి పడటంతో పరుగులు తీసిన స్థానికులు
- ప్రమాదంలో ముగ్గురు కు తీవ్ర గాయాలు...

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ : కారు అదుపు తప్పి విద్యుత్ స్థంభం ను డీకొట్టింది.తీగలు తెగి పడటంతో స్థానికులు పరుగులు తీశారు...ఈ ప్రమాదంలో చిన్నారితో పాటు ముగ్గురు కు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలంలోని మండ్రాజుపల్లికి చెందిన పానుగోతు ఉపేందర్ కూసుమంచి మండలంలోని గట్టుసింగారం నుంచి కారులో



2లో

# ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు..

మొదటి పేజీ తరువాయి





ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు రెగ్యులర్ గా వాటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్డు కిరువైపులా, డివైడర్ల వద్ద మొక్కలు నాటేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. రోడ్డు విస్తరణ పనులు చేసే సమయంలో చెట్లను తరలించే టెక్నాలజీ వినియోగించాలని అన్నారు. ప్రజలకు, వాతావరణానికి ఉపయోగపడని మొక్కలు గతంలో నాటే వారని, నేడు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా మోడల్ ప్లాంటేషన్ లో పంటనిచ్చే ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటుతున్నామని అన్నారు. రోడ్డు మీడియన్ లలో వేసిన కోనోకార్పస్ మొక్కల వల్ల ఆరోగ్యానికి ఇబ్బందని వస్తున్న వార్తల దృష్ట్యా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పూర్తి స్థాయిలో తొలగించామని, వీటి స్థానంలో మహాగని, ఆర్కానట్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, లక్కీ కిడ్స్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు ఆర్డినెన్స్ పంపినందుకు హర్షం వ్యక్తం చేసి న కాంగ్రెస్ యువజన నాయకులు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిసిలకు 42 % శాతం రిజర్వేషన్ల అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిన నేపథ్యంలో భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుల ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేశారు. కులగణన చేసి దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డికి,కాంగ్రెస్ అగ్ర నేతల చిత్రపటాలకు భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్‌లో పాలాభిషేకం చేశారు.అనంతరం నాయకులు అన్ని కులాలకు సమన్యాయం జరిగే విధంగా తెలంగాణలో అత్యధికంగా ఉన్నటువంటి బీసీల కోసం 42% స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లకు కొరకు మంత్రి మండలి తీర్మానం చేసి ఆమోదం తెలిపి, పంచాయతీరాజ్ చట్టం 2018 సవరణ కొరకు ఆర్డినెన్స్ కోసం పంపడం ఆనందంగా ఉందన్నారు.యావత్తు తెలంగాణ బిసి ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ రిజర్వేషన్లు దేశంలో ఉన్నటువంటి ప్రతి రాష్ట్రానికి ఆదర్శప్రాయంగా నిలవాలనివారు కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రటరీ చింతిరాల సుధీర్ కుమార్, అసెంబ్లీ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు గాడి విజయ్, భద్రాచలం మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, భద్రాచలంఉపాధ్యక్షులు అనిల్, భద్రాచలం మండల జనరల్ సెక్రటరీ మాచినేని భాను, కాంగ్రెస్ యూత్ సీనియర్ యువ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్, దుమ్ముగూడెం అధ్యక్షులు సిద్ది ప్రవీణ్, చర్ల మండల అధ్యక్షులు జితేంద్ర,భార్గవ్, శ్యామ్, గొడుగు సాయి, నాగరాజు, సుభాని, భాను,సన్నీ, రేవంత్ తదితర యువ నాయకులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి

### 6గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొండికుంట గ్రామ శివారు సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ సమీప అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం తెలుసుకున్న అశ్వాపురం పోలీస్ సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకుని ఆరుగురిని అదుపులోకి తీసుకోగా ఒకరు పరారీలో ఉన్నారు. వారి వద్ద నుండి సుమారు రూ 19 వేలు , ఐదు సెల్ ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

# పట్టణ పేదలకు, శ్రామికులకు ఎర్ర జెండానే అండ






మొదటి పేజీ తరువాయి

కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తా కమ్యూనిస్టులకే ఉంది అన్నారు. దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మొకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మికవర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమరవీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు. తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించి ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి పార్టీ మరింత విస్తరణకు తోడ్పడాలి అని పిలుపునిచ్చారు. ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, వాడే లక్ష్మీ అధ్యక్షతన జరిగిన మహాసభలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నరటి ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మీకుమారి, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు గుండాల నాగరాజు, వి పద్మజ, డీ సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వర్క అజిత్, చెన్నయ్య, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, నిమ్మల రాంబాబు, కోరే కృష్ణ, ఎస్ ఏ రెహమాన్, కాసర్ల రామారావు, ఎస్ కే గౌస్ పాషా, మడుపు ఉపేంద్ర చారి, కుర్రు రమేష్, సత్యనారాయణ, బిక్కులాల్, పద్మ, లక్ష్మీ, రాకేష్, రవి, వెంకట్రామయ్య, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు బాసటగా మంత్రి "తుమ్మల"

మొదటి పేజీ తరువాయి



### రైతుల, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తితో....

జిల్లాలో వర్షాలు సకాలం లో పడక సాగు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తితో రంగంలోకి దిగిన మంత్రి తుమ్మల రైతాంగాన్ని ఆదుకునేందుకు గోదావరి జలాలు విడుదల చేయాలని నిర్ణయించారు. నిర్ణయమే తరువాయిగా సీతారామ ప్రాజెక్టు నుంచి నీటినీ ఉమ్మడి ఖమ్మంలోని జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టుకు విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తముమార్ రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు లేక, సాగర్ నీరు రాక వరి నారుమళ్లు, పొలాలు ఎండిపోతున్నాయని నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదలకు నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ కు మంత్రి తుమ్మల సూచించారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు, ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతంగ అవసరాలు దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణమే నీటి విడుదలకు కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

### పంటలకు ఊపిరి పోసిన మంత్రి తుమ్మల...

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వైరా, సత్తుపల్లి,వర్షదారం మీద ఆధారపడిన అశ్వరావుపేట, కొత్తగూడెం ,పినపాక నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతులకు మంత్రి తుమ్మల ఊపిరి పోశారు. లక్షలాది ఎకరాలలో పంటలు సాగు చేసి, నారుమల్లు పోసి వర్షాలు, సాగర జలాల కోసం చూస్తున్న రైతులకు సాగర్ నీరు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్న నేపద్యంలో రైతులు ఆందోళన చెందారు. మంత్రి తుమ్మలకు సమస్యను వివరించారు. నీరు లేకుంటే పంటలు నిలువునా ఎండిపోతాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల ఆయకట్టు పరిధిలో రైతులకు నీరు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చెప్పిన వెంటనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీరు విడుదల చేయించి... రైతన్నల ఆప్తమిత్రుడిగా చెరగని ముద్ర వేశారు. మంత్రి తుమ్మల అనూహ్య నిర్ణయంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి చేసిన కృషికి మంత్రి తుమ్మలకు రైతన్నలు జేజేలు పలుకుతున్నారు.

### జిల్లా సస్యశ్యామలమే తుమ్మల లక్ష్యం...

ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల కీలక అడుగులు వేస్తున్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారు. సీతారామ ప్రాజెక్టు ఆది నుంచి పూర్తి చేసేలా అహర్నిశలు శ్రమించారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉన్నారనే మాట వినగానే ప్రభుత్వం యంత్రాంగాన్ని మొత్తం కదిలించి రైతులకు నిరంధించేలా చొరవ చూపారు.ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీతారామ ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ పి డీసీఎల్ ఎస్సీ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి... విద్యుత్ స్థంభంను ఢీకొట్టిన కారు...

మొదటి పేజీ తరువాయి

శనివారం ఇంటికి వస్తున్నారు. మండలంలోని రాజేశ్వరపురం వద్దకు రాగానే... ఎదురుగా గేదె వస్తుండటంతో కారు ను తప్పించే క్రమంలో విద్యుత్ స్థంభంను ఢీకొట్టాడు. దీంతో స్థంభం. విరిగింది. విద్యుత్ తీగలు తెగి పడటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. చీకలు తగులుతాయని స్థానికులు పరుగులు పెట్టారు. ఈ ప్రమాదంలో పానుగోతు ఉపేందర్, జయంతి కుమార్ (7) అనే చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పటల్కు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ ప్రమాదం జరిగిన ప్రదేశంలో సాగర్ ప్రధాన కాలువ ఉంది... రెప్పపాటులో పెను ప్రమాదం తప్పింది.అదే మాదిరిగా విద్యుత్ తీగలు తెగి పడడంతో స్థానికులకు ఎలాంటి అపాయం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

సూర్య
www.suryaa.com

ఆదివారం 13, జూలై, 2025

# అతివేగంగా వస్తున్నఇసుక లారీలను నియంత్రించాలి



### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తంబళ్ల కృష్ణార్జునరావు...

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) -** చర్ల వైపు నుంచి అతివేగంగా భద్రాచలం పట్టణంలోకి వస్తున్న ఇసుక లారీలను వెంటనే నియంత్రించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తంబళ్ల కృష్ణార్జునరావు కోరారు. ఈ మేరకు పట్టణ ఎస్సై రామకృష్ణకు లిఖితపూర్వకంగా రాసి శనివారం మెమోరండం అందజేశారు. అనంతరం తంబళ్ళ మాట్లాడుతూ ఇసుక లారీలు వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇసుక లారీల వేగానికి ప్రజలు భయాందోళనల కు గురవుతున్నారన్నారు. చర్ల రోడ్డు వైపు వెళ్లే దారిలో శ్రీ నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ హై స్కూల్లో గల పిల్లలు ప్రాథమిక పాఠశాల పిల్లలు తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. పిల్లలను "బడికి" పంపాలంటే ఎప్పుడు ఏ ప్రమాదానికి గురివుతరో తెలియని పరిస్థితి నెలకొన్నది "గతం"లో అంబేద్కర్ సెంటర్లో పంచాయతీ కార్మికురాలు రోడ్డునీ ఉడిచే క్రమంలో ఇసుక లారీ అతివేగంగా వచ్చి ఢీకొనడంతో మృతి చెందిందన సంఘటన జరిగిందని, రోడ్డు దాటాలంటే పెద్దలకు, పిల్లలకు ఇప్పుడు ఏం జరుగుతుందో అని వనికిపోతున్నారని, అధిక వేగంతో వెళుతున్న ఇసుక లారీలను నియంత్రించక పోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉందన్నారు. భద్రాచలం పట్టణంలో కోర్రాజుల గుట్ట సెంటర్, అంబేద్కర్ సెంటర్, బస్టాండ్ ముందు మానస హోటల్ ఎదురుగా నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో పెద్ద పెద్ద గుంతలు లారీలు అతిగా బరువుతో రావడంతో రహదారులు గుంతల మయంగా ఏర్పడుతున్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని, రహదారులను పూర్తిగా ధ్వంసం"చేస్తున్నటువంటి ఇసుక లారీలను రాకుండా నిలిపివేయాలన్నారు. మెమోరాండం అందుకున్న పట్టణ ఎస్సై సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యక్క టి. శ్రీనివాసరావు. అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జెట్టి. రామకృష్ణ. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ .పచ్చల. రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు ద్వారా దిగువకు సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** సీతారామ ప్రాజెక్ట్ నుండి బి.జి కొత్తూరు వద్ద గల పంప్ హౌస్ వన్ నుండి ఖరీఫ్ సీజన్ కు ఒకటవ మోటార్ ద్వారా దిగువకు సాగునీరును స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్విచ్ ఆన్ చేసి విడుదల చేసారు. ఎగువన కురిసిన వర్షాలకు గోదావరి పొంగి పొర్లుతుండటంతో గోదావరి జలాలు వృధా కాకుండా రైతులకు సాగునీరు అందించాలని సంకల్పంతో గోదావరి నీటి ని దిగువకు విడుదల చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గోదావరి జలాలు వృదాకాకుండా సీతారామ ద్వారా దిగువకు వెళ్లే నీటిని చెరువుల్లో, కుంటల్లో నింపుకుని కూడా వ్యవసాయానికి వాడుకోవచ్చు ఆయన తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగు నీటిని అందించే సీతారామ నీటిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. సీతారామ పంప్ హౌస్ ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని గోదావరి వరద ఉన్నంత వరకు నీటి విడుదల కొనసాగిస్తామని ఎస్ ఈ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ తెల్లం శ్రీనివాస్, డి ఈ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆధార్ క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### భద్రాచలం ఆర్డిఓ కె. దామోదర్ రావు...



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)-** ఈ నెల 14,15,16 తేదీలలో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెగా ఆధార్ క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఆర్డీవో కె, దామోదర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు మండలాల ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్నవారు, కొత్తగా చేర్పులు, మార్పులు కావాలని కోరుకునేవారికి ప్రభుత్వ అవకాశం కల్పించిందన్నారు. ఈ ఆధార్ క్యాంపులో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేదీ సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నెంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలతో పాటు ప్రత్యేకంగా ఐదు నుండి 15 సంవత్సరాల వయసు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా సేకరించాలని, 0-5 వయసు కల పిల్లల ఆధార్లు తల్లిదండ్రుల పేర్లను జత చేసే అవకాశం కూడ ఉందని ఆయన తెలిపారు. ఆధార్ క్యాంపులకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశామని, మంచినీటి సౌకర్యం ఎవరైనా అస్వస్థకు గురి అయితే అత్యవసర చికిత్సలు అందించడానికి మెడికల్ క్యాంపును కూడా ఏర్పాటు చేశామని, అందుకు నాలుగు మండలాల ప్రజలు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాల యంలో ఏర్పాటు చేయబోయే ఆధార్ మెగా క్యాంప్‌ను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆర్డిఓ పేర్కొన్నారు.

# వృద్ధాశ్రమంలో పాలు పండ్లు పంపిణీ చేసిన సి ఎస్ ఎఫ్ కమాండర్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని ఆరిఫా అండ్ రోషిని వృద్ధాశ్రమంలో శనివారం హెవీ వాటర్ ప్లాంట్ సి ఎస్ ఎఫ్ కమాండెంట్ అమిత్ కుమార్, రేఖా సింగ్ వారి కుమారుడు రుద్ర ప్రతాప్ సింగ్ ఆశ్రమాన్ని సందర్శించి వృద్ధులకు 25 కేజీల బియ్యం, కూరగాయలు, పాలు, పండ్లు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ్రమంలో వృద్ధులతో గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. వృద్ధాప్యంలో ఉన్న పెద్దలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఆశ్రమం నిర్వాహకురాలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు బేగం, మహరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన వనమా రాఘవేంద్ర





**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలో పలు కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. నూతనగా పెళ్లయిన దంపతులకు పట్టు వస్త్రాలు అందజేశారు. సర్వారం గ్రామపంచాయతీ సర్పంచ్ శారద రాము కుమారుడు దంపతులను ఆశీర్వదించారు. సర్వారం బిఆర్ఎస్ నాయకులు జరుపుల కుమార్ కుటుంబ సభ్యులకు మర్యాదపూర్వకంగా కలిసి నూతన వస్త్రాలు అందజేశారు. సింగభూపాలెం సర్పంచ్ కృష్ణ చైతన్య కుటుంబ సభ్యులను దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో మండలంలో నూతనగా పెళ్లయిన దంపతులకు అదేవిధంగా బిఆర్ఎస్ కార్యకర్తలను కుటుంబాలను పమర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా, పాల్వంచ మహిళా అధ్యక్షురాలు మంజుల, కొత్తగూడెం కౌన్సిలర్ అంబుల వేణు,మాజీ సర్పంచ్ బానోతు లక్ష్మణ్, నున్న వెంకన్న, మామిడాల సాంబశివరావు, గాజుల కృష్ణ, ఆవాల కార్తీక్, కత్తి బాలకృష్ణ, బూరుగు ఇస్తారయ్య, మాసిన శ్రీకాంత్, గరిక వెంకటనారాయణ, బాలాజీ నాయక్, భీముడు, కుమార్, కరాటే శ్రీనివాస్, బొందుల శ్రీధర్, హైమత్, శ్యాంసుందర్ రెడ్డి, ఉబనపల్లి ప్రసాద్, చిట్లూరు సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద పోటెత్తిన గోదావరి





**భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్)-** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరి వరద పోటెత్తింది. భద్రాచలం వద్ద నీటిమట్టం నిన్న శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు 37.60 అడుగులకు చేరుకున్న గోదావరి శనివారం మధ్యాహ్నం మొదటి ప్రమాద హెచ్చరిక కు సమీపాన ప్రవహిస్తున్న గోదావరి తీరు పై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. శనివారం సాయంత్రం 6.30 గంటల వరకు భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 41.10 అడుగులకు చేరుకున్న గోదావరి 8 లక్షల 19 వేల 285 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా క్రమ క్రమంగా గోదావరి వరద తగ్గుముఖం పట్టినట్లు జల వనరుల శాఖ వెల్లడించింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉపనదులైన ప్రాణహిత మంజీరా, శబరి తాళి పేరు నదులు పొంగి పొరడంతో గోదావరి వరద ఉగ్రరూపం దాల్చింది. మొదటి ప్రమాద హెచ్చరిక కు 3 అడుగులకు క్రింది స్థాయిలో ప్రవహించడం, ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదలకుగోదావరి ఉప్పొంగటం అధికారులు గోదావరి పరివాహక ముంపు ప్రాంతాల్లో ఉన్న గ్రామాలను రెవెన్యూ పోలీస్ అధికారులు గ్రామస్తులను అప్రమత్తం చేస్తూహెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం గోదావరి గంట గంటకు పెరుగుతుండడంతో పల్లపు ప్రాంతాల్లో ఉండే గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లేందుకు ప్రజలు సిద్ధంగాఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. గోదావరిలో వరద ఉధృతి ఎక్కువగా ఉంది ప్రజలు ఎవరు నది పరివాహక ప్రాంతాలకు వెళ్ళకూడదని పోలీస్ హెచ్చరికలు జారీ చేశారు. నదిలోకి జాలర్లు చేపలకు వెళ్ళవద్దని, గోదావరి నది తీరాలకు స్నానాలకు ప్రజలను వెళ్లనివ్వకుండ అరికెట్లు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు గోదావరి ఉధృతను కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యవేక్షిస్తున్నారు.

# కేఎల్ఆర్ చిరస్మరణీయుడు

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** పాల్వంచ లోని విద్యా సంస్థల అధినేత ప్రముఖ విద్యావేత్త కేఎల్ ఆర్ మరణించినా, వేలాదిమంది విద్యార్థుల్లో చిరస్మరణీయుడని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కేఎల్ఆర్ విద్యాసంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ కాటిరెడ్డి లక్ష్మారెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా కాంట్రాక్టర్స్ కాలనీలోని ఫార్మసీ కళాశాలలో కె ఎల్ ఆర్ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. కేఎల్ఆర్ సతీమణి నాగమణి, కుమారుడు సిద్ధార్థ, కుమార్తె సింధు, మేనల్లుడు మధుసూదన్ రెడ్డి, సోదరులు శంకర్ రెడ్డి, గోవిందరెడ్డిలను పరామర్శించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని వేలాదిమంది విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దిన వ్యక్తి కె ఎల్ ఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాల్వ భాస్కరరావు, కాల్వ ప్రకాష్ రావు, రియాల్టర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# కాసాని అయిలయ్య కుటుంబాన్ని పరామర్శించిన రేణుక చౌదరి





**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)–** సీపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య కుటుంబాన్ని ఎంపీ రాజ్య సభ సభ్యురాలు రేణుక చౌదరి శనివారం పరామర్శించారు.ఈ క్రమంలో కాసాని ఆయిలయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాసాని ఆయిలయ్య కుమార్తె జ్యోతిని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా కాసాని అయిలయ్య లక్ష్మీతో ఉన్న సంబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రజల కోరిక మేరకు రైల్వే అండర్ బ్రిడ్జికు కాసాని ఆయిలయ్య పేరు పెడతామని హామీ ఇచ్చారు. బస్ షెల్టర్ ఏర్పాటు చేస్తామన్నారు.మండలంలోని సమస్యలకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్.ధర్మ, వీర్ల రమేష్,పార్టీ మండల కమిటీ సభ్యులు కాట్రాల తిరుపతి రావు, గండమల భాస్కర్,చింతల శ్రీను, ఉడుగుల శ్రీకాంత్,నల్లగోపు పుల్లయ్య, బచలకూర శ్రీను,నర్రా శివరామకృష్ణ, పాల్గొన్నారు.

# ఘనంగా కేఎల్ఆర్ 14వ వర్ధంతి

### కేఎల్ఆర్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కూనంనేని, మాజీ మంత్రి వనమా





**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** స్థానిక కే.ఎల్.ఆర్ ఫార్మసీ కళాశాలలో కెఎల్ఆర్ ఘాట్‌లో స్వర్గీయ డాక్టర్ కాటిరెడ్డి లక్ష్మారెడ్డి 14వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్. కుటుంబ సభ్యులు, పాల్వంచ పట్టణ పుర ప్రముఖులు, విద్యాసంస్థల సిబ్బంది పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని డాక్టర్ కే. లక్ష్మారెడ్డికి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరంలో కే.ఎల్.ఆర్ సోదరులు గోవిందరెడ్డి. శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, కొత్వాల శ్రీనివాసరావు, చావ లక్ష్మీనారాయణ, కేఎల్ఆర్ కుటుంబ సభ్యులు గోవింద రెడ్డి, శంకర్ రెడ్డి, వై మధుసూదన్ రెడ్డి, విద్యాసంస్థల చైర్ పర్సన్ కే.నాగమణి, డైరెక్టర్స్ సిద్ధార్థ రెడ్డి, స్నేహిత్ రెడ్డి, సింధురెడ్డి, మురళి ప్రసాద్, కాశీ విశ్వనాథం, కె.ఎల్.ఆర్ కళాశాలల ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చల్ల వంశీ చందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ మైనారిటీ జనరల్ సెక్రటరీ షఫీ



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏఐసిసి కార్యదర్శి, సిడబ్ల్యుసి శాశ్వత సభ్యులు, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్ల వంశీ చందర్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జనరల్ సెక్రెటరీ షేక్ షఫీని శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్‌గా నియమితులై జిల్లా విచ్చేసిన వంశీ చందర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం షఫీ మాట్లాడుతూ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు శ్రమిస్తామని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చేపట్టిన నాటి నుంచి ప్రవేశపెట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఐఎన్టియుసి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే తండకు బస్సు సర్వీస్ ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు బస్టాండ్ నుండి సర్వే తండా వరకు బస్సు సర్వీస్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ఉదయంప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయానికులందరితో కలిసి బస్సు ప్రయాణంచేశారు.ఎమ్మెల్యే బస్సు సర్వీస్ కల్పించడంతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.చిరకాల వాంఛ నెరవేరడంతో మారుమూల ప్రాంత ప్రజలు ఎంతో సంతోషపడ్డారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాను రాంబాబు, ఇల్లందు ఆర్టీసి అధికారులు,ఇల్లందు మండలం మాజీ ఎంపిపి,వైస్ ఎంపిపి చీమల నాగరత్నంజానీ,మండల రాము,మండల రాము,ఇల్లందు మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు,డిసిసిబి డైరెక్టర్ జనగం కొటేశ్వరావు,టౌన్ నాయకులు మాడుగుల సాంబమూర్తి, బోళ్ళ సూర్యం,చిల్లా శ్రినివాసరావు, జాఫర్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్, నాయకులు కిన్నెర నర్సయ్య, మాజీ ఎంపిటిసి క్రిష్ణ ప్రసాద్,చెన్నూరి క్రిష్ణ, చెన్నూరి శ్రీను, తాటి భిక్షం, దండుగుల శీవ, బండి ఆనంద్, బానోత్ శారద, పాయం స్వాతి, కల్తీ పద్మ, మంకిడి క్రిష్ణ, సంపత్, పొడుగు సంపత్, బానోత్ భాను చందర్, బానోత్ రమేష్, బానోత్ జగధీష్, గంగావత్ పిక్లా, గంగావత్ పట్టి తదితరులు పాల్గోన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం







### రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి

### నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా : ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం ఆర్‌సి ,సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని శనివారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి రేణుక చౌదరి హాజరైయ్యారు.నియోజకవర్గ పరిధిలోని 151మంది లబ్దిదారులకు చీఫ్ మినిష్టర్ రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 46.72లక్షల విలువ చేసే చెక్కులను, అదేవిదంగా 167 మంది కల్యాణ లక్ష్మి–షాదిముబారక్ పథకంలో మంజూరైన రూ.1కోటి 67 లక్షల విలువైన చెక్కులను శనివారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరి, కూనంనేని అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కొందరు పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అభివృద్ధికి కేరాఫ్ గా కాంగ్రెస్ నిలుస్తుందని పేర్కొన్నారు.భద్రాద్రి జిల్లా అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. గతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కొరకు తాను తీవ్రస్థాయిలో కృషి చేసినట్లుగా తెలిపారు. ఎలాగైనా భద్రాద్రి జిల్లాకు ఎయిర్పోర్ట్ వచ్చే విధంగా పోరాటం చేస్తానని చెప్పారు. ఆంధ్రలో నాలుగు కేంద్ర సైనిక్ పాఠశాలలు ఉన్నాయని తెలంగాణలో కూడా కేంద్ర సైనిక్ పాఠశాలలు ఏర్పాటు జరిగే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకు వస్తానని తెలిపారు. అనంతరం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తారని తెలిపారు. ఆడబిడ్డలకు పెళ్లిళ్లు చేసి ఆర్థికంగా చితికిపోయిన పేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా నేరుగా ఆర్థిక సాయం అందించడం హర్షణీయమని, పేద కుటుంబాలకు ఈ పథకాలు భరోసా కల్పిస్తున్నాయన్నారు. జిల్లాకు ఎయిర్ పోర్టు తీసుకువచ్చేందుకు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఐఎఫ్‌టియూ నేత నరసింహారావు



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) –** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం(హెచ్–74.ఐఎఫ్‌టియూ అనుబంధం) పాల్వంచ ఏరియా కార్యదర్శి కే.నరసింహారావు అన్నారు.భవన నిర్మాణ కార్మికులు అడ్డ మీద కూలీలు లెక్క మార్చి పని చేపించుకుంటున్నారని శ్రమకు తగ్గ వేతనం ఇవ్వడం లేదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చాక నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని పెరిగిన ధరలకు అనుగుణంగా భవనిర్మాణ కార్మికుల వేతనాలు మాత్రం పెరగలేదన్నారు.బిల్డర్స్ దందా పెరిగిపోయి బయట నుంచి మేస్త్రీలను వర్కర్స్‌ను పిలిపించుకొని పనులు చేపించుకుంటున్నారని స్థానికంగా ఉన్న కార్మికులకు పని ఇవ్వడం లేదని దీని ద్వారా అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని వారు అన్నారు.లేబర్ ఆఫీసర్లు కూడా నిజమైన కార్మికులకు కార్డులు ఇవ్వకుండా వారి చుట్టూ తిప్పుకుంటూ ఆంక్షలు విధిస్తున్నారన్నారు.కరోనా తరువాత భవన నిర్మాణ కార్మికుల బతుకులు చిద్రమైపోయాయని పూట గడవడమే కష్టంగా మారిందన్నారు. అనేకమంది భవన నిర్మాణ కార్మికులు పూటగడవక ఆత్మహత్యలు చేసుకున్నారని వారికి కూడా నష్టపరిహారం చెల్లించాలని, కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి నష్టపరిహారం కాకుండా ఆర్థిక సహాయం కాకుండా పనికి పోయే యూనియన్ కార్డు ఉన్న ప్రతి కార్మికుడికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన సెస్ రూ 10 లక్షల లోపే అమలు చేయాలని వారు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన బోర్డులో కార్మికుల్ని చైర్మన్ గా నిర్మించాలని అప్పుడు మాత్రమే కార్మికులకు న్యాయం జరుగుతుందని వారు అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

# ఐలయ్య చిత్ర పటానికి నివాళులర్పించిన రాజ్యసభ ఎంపి రేణుక చౌదరి,ఆళ్ల ప్రవీణ్



**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్) –** సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు దివంగత కాసాని ఐలయ్య చిత్రపటానికి రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల ప్రవీణ్ కుమార్ నివాళులర్పించారు.శనివారం ఎంపీ రేణుక చౌదరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో భాగంగా సుజాతనగర్ లోని కాసాని ఐలయ్య నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలామాలలు వేసి కుటుంబ సభ్యులను రాజ్యసభ సభ్యురాలు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 13 జూలై 2025

# అన్నదాతలకు బాసటగా మంత్రి "తుమ్మల"




**-ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల పరవళ్ళు**
**-సాగునీరు లేక ఎండుతున్న పంటలు**
**-సాగర్ నీటి విడుదలకు కొంతమేర ఆలస్యం**
**-సీతారామ ప్రాజెక్టు నుంచి నీరు విడుదలకు మంత్రి ఆదేశం**
**-మంత్రి ఉత్తమ్ తో మాట్లాడిన మంత్రి తుమ్మల**
**-రెండు జిల్లాల కలెక్టర్లకు నీటి విడుదలకు కీలక ఆదేశాలు**
**-మంత్రి తుమ్మలకు జేజేలు పలుకుతున్న రైతులు**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు నారుమల్లు, పొలాలకు ఎండిపోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి రైతన్నలకు కొండంత భరోసాగా నిలిచారు.

**రైతుల మరియు ప్రజాప్రతినిధుల విజ్ఞప్తితో....**
జిల్లాలో వర్షాలు సకాలం లో పడక సాగు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తితో రంగంలోకి దిగిన మంత్రి తుమ్మల రైతాంగాన్ని ఆదుకునేందుకు గోదావరి జలాలు విడుదల చేయాలని నిర్ణయించారు. నిర్ణయమే తరువాయిగా సీతారామ ప్రాజెక్టు నుంచి నీటిని ఉమ్మడి ఖమ్మంలోని జిల్లా నాగార్జునసాగర్ ఆయకట్టుకు విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తముమార్ రెడ్డి, కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు లేక, సాగర్ నీరు రాక వరి నారుమళ్ల, పొలాలు ఎండిపోతున్నాయని నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదలకు నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ కు మంత్రి తుమ్మల సూచించారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు, ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మంత్రి తుమ్మల మాట్లాడారు. రైతంగ అవసరాలు దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణమే నీటి విడుదలకు కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.

**పంటలకు ఊపిరి పోసిన మంత్రి తుమ్మల...**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వైరా, సత్తుపల్లి,వర్ధారం మీద ఆధారపడిన అశ్వరావుపేట, కొత్తగూడెం ,పినపాక నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతులకు మంత్రి తుమ్మల ఊపిరి పోశారు. లక్షలాది ఎకరాలలో పంటలు సాగు చేసి, నారుమల్లు పోసి వర్షాలు, సాగర జలాల కోసం చూస్తున్న రైతులకు సాగర్ నీరు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందారు. మంత్రి తుమ్మలకు సమస్యను వివరించారు. నీరు లేకుంటే పంటలు నిలువునా ఎండిపోతాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల ఆయకట్టు పరిధిలో రైతులకు నీరు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చెప్పిన వెంటనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీరు విడుదల చేయించి... రైతన్నల ఆప్తమిత్రుడిగా చెరగని ముద్ర వేశారు. మంత్రి తుమ్మల అనూహ్య నిర్ణయంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి చేసిన కృషికి మంత్రి తుమ్మలకు రైతన్నలు జేజేలు పలుకుతున్నారు.

**జిల్లా సస్యశ్యామలమే తుమ్మల లక్ష్యం...**
ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల కీలక అడుగులు వేస్తున్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు విశేష కృషి చేశారు. సీతారామ ప్రాజెక్టు ఆది నుంచి పూర్తి చేసేలా అహర్నిశలు శ్రమించారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉన్నారనే మాట వినగానే ప్రభుత్వం యంత్రాంగాన్ని మొత్తం కదిలించి రైతులకు నిరంధించేలా చొరవ చూపారు.

# నేడు జరిగే జర్నలిస్టుల మహాసభను విజయవంతం చేయండి

**-ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల, టియుడబ్ల్యుజె ఐజెయు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ**
**-టియుడబ్ల్యూజే(ఐజేయూ) ఖమ్మం నగర కమిటీ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) యూనియన్ ఖమ్మం నగర మహాసభ ఈ రోజు ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరుగుతుందని యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ ల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు, (టీయూడబ్ల్యూజే- ఐజేయూ) రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ హాజరవుతారని పేర్కొన్నారు. అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ , రాష్ట్ర సమితి సభ్యులు సామినేని మురారి, యూనియన్




జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఇతర జిల్లా నగర నాయకులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, డెస్క్ జర్నలిస్టులు, కెమెరా వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మహాసభలో ఖమ్మం నగరంలో ఉన్న జర్నలిస్ట్ లు పెద్దసంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని నగర నాయకులు విజ్ఞప్తి చేశారు.

# చెట్లను నాటితేనే భవిష్యత్ తరాలకు మనుగడ

**-మేయర్ పునకొల్లు నీరజ**
**-మధురానగర్ లో ఘనంగా వనమహోత్సవం**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ మధురానగర్ కాల నీ రోడ్ నెంబర్ 16లో శనివారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ఖమ్మం. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునకొల్లు నీరజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి ఉత్సాహంగా మొక్కలు నాటారు. నాటిన ప్రతీ మొక్క పెరిగి పెద్దదయ్యే వరకూ పిల్లల పెంపకం మాదిరిగా బాధ్యత తీసుకోవాలని ఆమె సూచించారు. మొక్కల పెంపకం ఒక ఉద్యమం లా ముందుకు తీసుకెళితే తప్ప భవిష్యత్ తరాలకు మనుగడ సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, కమర్తపు మురళి, ఖమ్మం కార్పొరేషన్ ఫారెస్ట్ అధికారి బెల్లం రాధిక, సీనియర్ జర్నలిస్ట్ షాడో న్యూస్ మీడియా అధినేత నాగేందర్ అడపాల, కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ , మధురానగర్ కాలనీ వాసులు అజీజ్, జమలయ్య, కృష్ణయ్య , ఖాదర్, కోటేశ్వరి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

# హద్దులు తేలక... పంచాయతీ

**-పోలీసుల రంగ ప్రవేశం...**
**-తాత్కాలికంగా మట్టి తోలకం నిలిపివేత**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మట్టి తోలకం పై రెండు వర్గాలు బలప్రదర్శ కు తలపడ్డాయి.ఆ భూమి మాదంటే మాదని...ఇరువర్గాల వారు ఘర్షణ కు దిగారు. వివాదం తారా స్థాయికి చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని ఇరు వర్గాల వారిని స్టేషన్ కు తీసుకెళ్లారు.వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం శివారు లో ఉన్న గుట్ట (కోరటేన్) వద్ద గత మూడు రోజుల నుంచి మట్టి ని జేసీబీల ద్వారా తరలిస్తున్నారు.శనివారం మట్టి తోలే భూమి తమదని...కాదు తమదని ఇరువురు రైతులు ఘర్షణ కు దిగారు.మట్టి తరలింపు ను ఓ వర్గం అడ్డుకున్నారు. రెండు వర్గాల కు చెందిన వారు గుట్ట మట్టి వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.అరుపులు,కేకల నడుమ వివాదం తారా స్థాయికి చేరింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకొని ఇరువర్గాల తో చర్చించి... వారి వద్ద ఉన్న డాక్యుమెంట్స్ తీసుకుని స్టేషన్కు రావాలని సూచించారు. ఈ మేరకు ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఇరువురి వాదనలు వినిపించారు. మట్టి తోలే భూమి హద్దులు తెలే వరకు ఎవరు తోలకాలు చేపట్టవద్దని అధికారులు సూచించారు.ఈ వివాదంకు ప్రధాన కారణం మైనింగ్ అధికారులు మట్టి తోలకాలకు ఎలాంటి అనుమతులు లేనప్పుడు తోలకాలను ఎలా అవకాశం ఇచ్చారు.దీంతో ఇరువర్గాల మధ్య చిచ్చు పెట్టారు. కాదా ఇది ఇలా ఉండగా పెద్ద మొత్తంలో మట్టిని తరలిస్తుండడంతో స్థానికులు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. మైనింగ్ అధికారుల తీరుపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. కొరిటిన్ గుట్ట మట్టి తోలకాలపై మైనింగ్ ఏడిని వివరణ కోరగా... ఎవరికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని... విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని గుట్ట మట్టి వ్యవహారంపై స్పందించకుంటే ఉధృత పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని తెలుస్తుంది.

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధిలోని 16,21 వార్డుల్లో అర్హులు గల లబ్ధిదారులకు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, మానుకోట ప్రసాద్, సారధి రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సందీప్ గౌడ్, మరియు సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రైతుకు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలి..

**-నాణ్యమైన పామాయిల్ మొక్కలను మాత్రమే రైతులు నాటేలా చర్యలు**

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

రైతులకు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని అంజనాపురం గ్రామంలో నిర్వహించిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతుల సందేశాలను శాస్త్రవేత్తలు ఎన్వి ప్రసాద్ నివృత్తం చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆయిల్ పంప్ సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ సౌకర్యం దళితగతిన ఏర్పాటు చేయాలని ఆయిల్ఫామ్ పంట సాగు లాభాలను వివరిస్తూ పంటల విస్తీర్ణం పెరిగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి సమయంలో తప్పనిసరిగా గుంతలు రెండు ఫీట్లు వరకు తవ్వాలని ఆయన మొక్కల నర్సరీ నుండి నాణ్యమైన మొక్కలు మాత్రమే రైతులు నాటాలని సూచన చేశారు. మొక్కల నాణ్యతను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, పామాయిల్ ఫ్యాక్టరీ ఈ ఏడాది నవంబర్ నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతమైన అధికారులకు సూచించారు. దేశంలో ఎక్కడ సీడ్ ఫ్యాక్టరీ లేదని మన దగ్గర మాత్రమే ఏర్పాటు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావసులో ఒప్పందం చేస్తున్నారని అవసరమైన భూమి రైతులకు ఎటువంటి నష్టం లేకుండా సేకరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు దాంతోపాటు రాష్ట్రంలోనే సీడ్ ఫ్యాక్టరీ కూడా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నుండి అవసరమైన సహకారలు అందించి విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 నెలల కాలంలోనే 1,5000 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని 9 రోజుల్లో 9వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద రైతుల ఖాతాలో నిధులు విడుదల చేశామని ఆయన అన్నారు. ఈ ఏడాది మే నెలలో కురిసిన వర్షాలతో కొంతమంది రైతులు పంట సాగు ప్రారంభించారని ప్రస్తుతం వారికి ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జునసాగర్ హైకట్టు సరఫరా చేసేందుకు నిర్ణయించి నేడు విడుదల చేశామని అన్నారు. పామాయిల్ పంట సాగు ఖమ్మం జిల్లాకు పెట్టింది పేరేనని ప్రస్తుతం వానకాల సీజన్లో 7500 ఎకరాలలో పామాయిల్ పంట విస్తరణ లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటివరకు 400 ఎకరాలు పామాయిల్ పంట విస్తరణ చేశామని మరో మూడు వేల ఎకరాల పంట విస్తరణకు ఆర్టికల్చర్ వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ మాట్లాడుతూ రైతుల నమ్మకముతో పామాయిల్ పంట సాగు చేస్తున్నారని చిన్న కారు సన్నకారు రైతులకు నాణ్యమైన




మొక్కలను అందించాలని రైతు నష్టపోకుండా చూసుకోవాలని క్షేత్రస్థాయిలో రైతులకు అధికారులకు అందుబాటులో ఉండాలని అన్నారు రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తామని ఇప్పటికే 18 సంవత్సరాలు గడిచిందని ఫ్యాక్టరీ ప్రారంభం ఇంకా ఆలస్యం చేయొద్దని ఎమ్మెల్యే వారిని కోరారు. పామాయిల్ పంట సాగుకు సబ్సిడీ విడుదల డ్రిప్పు ఏర్పాటుకు ఎటువంటి లిమిట్ పెట్టకుండా ఉండాలని ఐదు ఎకరాల కంటే ఎక్కువ విస్తరణలో కూడా పామాయిల్ సాగు ప్రోత్సాహకాలు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎన్ వి మధుసూదన్ డి పుల్లయ్య కొనిజర్ల మండల తాసిల్దార్ నారపోగు అరుణ, వ్యవసాయ అధికారి బాలాజీ విద్యుత్ శాఖ అధికారులు సంబంధిత శాఖల శాస్త్రవేత్తలు గోద్రెజ్ ఆగ్రోవేట్ ప్రతినిధులు అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారులు నలమల వెంకటేశ్వర్లు మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే అధికారులు

**- వారి ఇంటి ముందే వారి సమస్యల పరిష్కారం.**

**-మార్నింగ్ వాక్ తో ప్రజల సమస్యలను పరిష్కరించుకుంటూ సాగుతున్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట దంపతులు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**





సత్తుపల్లి కి గుడ్ మార్నింగ్ చెప్పుకుంటూ ఉదయాన్నే లెగిసి మార్నింగ్ వాల్ చేసుకుంటూ ప్రజలను కలుసుకొని వారి సమస్యలను తెలుసుకొని వారి ఇంటి వద్దనే వాటికి అధికారుల ద్వారా పరిష్కారం తెలియజేస్తూ ప్రజలతో మమేకమైపోతూ ముందుకు సాగుతున్నారు మన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ , రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డ్ గుడిపాడు రోడ్ లో మొదటి రోజు మార్నింగ్ వాక్ కార్యక్రమం లో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకుంటు ఆ సమస్యలను పరిష్కరించుటకు వారితోపాటుగా మున్సిపల్ అధికారులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ శాఖ అధికారులతో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి వ్యక్తిని కలుసుకుంటూ కాలనీ సమస్యలను ప్రతి ఒక్కటి తెలుసుకుంటు పరిష్కరిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఎమ్మెల్యే మట్ట మాట్లాడుతూగత బి ఆర్ ఎస్ పార్టీ పాలన కాలంలో సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదని, కేవలం పేపర్లో వార్తలకు, శంకుస్థాపనకు మాత్రమే పరిమితం అయ్యాయని, అందుకే ఈనాడు సత్తుపల్లి మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల్లో అనేక సమస్యలు సంవత్సరాలు తరబడి పరిష్కారం లేక పేరుకు పోయాయని తెలియజేసినారు.గత మున్సిపాలిటీ పాలనలో ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కరించే నాధుడే లేదని ఆనాడు సత్తుపల్లి మున్సిపాలిటీని అవినీతిమయం చేసిన దుస్థితి ఈరోజు మన కళ్ళముందే కనబడుతుందని మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కారం కోసం నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , తుమ్మల , పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై నడిపిస్తామని ప్రజలకు భరోసానిస్తున్న అని కాంగ్రెస్ అభ్యర్థిగా సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి పట్టణం నుండి కూడా భారీ మెజార్టీ అందించిన సత్తుపల్లి మున్సిపల్ ప్రజలకు ఎంతో రుణపడి ఉంటాం అని వారి కష్ట నష్ట సుఖాల్లో తోడు నీడగా ఉంటాం అని సత్తుపల్లి మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల్లో సంబంధిత అధికారులతో స్వయంగా సమస్యను పరివేక్షించి, అత్యంత త్వరలోనే ఆ సమస్యలు



పరిష్కార దిశగా కృషి చేస్తాము అని ప్రజలకి ఎప్పుడు అందుబాటులోఉంటాము అని సత్తుపల్లి మున్సిపాలిటిని మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి తీరం వైపు నడిపిస్తాము అని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కటి ప్రజలకు వివరిస్తూ, ప్రతి వ్యక్తిని ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగింది కార్యక్రమం. వార్డుల్లో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు ఎమ్మెల్యే దంపతులు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, పోలీస్ శాఖ, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి, కౌన్సిలర్స్ పద్మజ్యోతి, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, దూదిపాల రాంబాబు, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, చల్లగుల్ల కృష్ణారావు, కమల్ పాషా, మానుకోట ప్రసాద్ మరియు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ,యూత్ నాయకులు, సత్తుపల్లి పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రెసిడెన్స్ పాఠశాలల పని వేళలు మార్చాలి - టీఎస్ యుటిఎఫ్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

రెసిడెన్షియల్ పాఠశాలల పని వేళలు మార్చాలని టీఎస్ యు టిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ విజ్ఞప్తి చేశారు. పెనుబల్లి మండ లంలోని రెసిడెన్షియల్ పాఠశాలలను జిల్లా కార్యదర్శి వివి రామారావుతో సహకారంతో సందర్శించి ఉపాధ్యాయులను సభ్యులు గా నియమించారు. ఈ సందర్భంగా రంజాన్ మాట్లాడుతూ.. రకం౼కాల సొసైటీల క్రింద గురుకుల పాఠశాలలో పనిచేయుట వలన సమస్యలు పెరుగుతాయని అన్నారు. పాఠశాల ప్రారంభ సమయం 8 గంటలు వలన విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

అల్పాహారానికి మధ్యాహ ్నం భోజనానికి మధ్య సమయం ఎక్కువగా ఉండటం వలన విద్యార్థులకు విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. 9 గంటల నుంచి పాఠశాలల పని వేళలు మార్చాలని అన్నారు. వార్డెన్ కేర్ టేకర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలాగా కృషి చేస్తామని తెలియజేశారు. గురుకుల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని డిమా ండ్ చేశారు. ఉద్యోగ ఆరోగ్య పథకం వర్తింప చేయాలని అన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయ సమ్మె కాలం వేతనాన్ని చెల్లించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులు వెంటనే చెల్లించాలని నూతన పిఆర్సి ని వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మ ండల అధ్యక్షులు జి. వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి జి హనుమంతరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా &ఆర్డర్








తిరుమలాయపాలెం-సూర్య

మేజర్ న్యూస్ :
తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాదరావు అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. శనివారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, విచారణలో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5s అమలు, HRMS, CCTNS, జనరల్ డైరీ రికార్డులు, హిస్టరీ షీట్స్, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్, పిటిషన్ విచారణలకు సంబం ధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు. అదేవిధంగా అక్రమ రవాణా కట్టడికి విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కు డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం గ్రామానికి చెందిన పొన్నెకంటి ఉపేందర్, అంబటి సావిత్రమ్మ లకు సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయింది. బాధితురాలు అనారోగ్య ఖర్చుల నిమిత్తం సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా లభించింది. దీనిని స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకు పల్లి భాస్కర్ గారు లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, మామిడి శంకర్ రెడ్డి, వెన్నం భాస్కర్, పొన్నెకంటి రామకృష్ణ, గణపారపు ఉపేందర్, టేకుమట్ల శ్రీను, గణపారపు నాగయ్య, దొంతగాని ఉపేందర్, దండి రమేష్, మేళ్లచెరువు రవి, అరెంపుల సతీష్, మామిడాల కిరణ్, ఎల్లయ్య, పొన్నగంటి పెద్ద ఉపేందర్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 21 మంది భూ భారతి ఆపరేటర్ల బదిలీ......

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం (సూర్య బ్యూరో):
జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ శాఖ ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఒకే చోట చాలా కాలం నుండి పనిచేస్తున్న 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లను, 21 మంది భూ భారతి ఆపరేటర్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు గాను ఎన్నో ఏళ్లుగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ శాఖలో సిసిఎల్ఏ పరిధిలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు, భూభారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి రిలీవింగ్, జాయినింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. పాలనలో జవాబుదారీతనం, పూర్తి పారదర్శకత దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది విధుల్లో అవినీతికి ఆస్కారం లేకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చాలనే నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు

## -ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :
శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ఇళ్ళు లేని ప్రతి నిరుపేదలకు గూడు ఉండాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్ష అని అన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం మరియు పేదల ప్రభుత్వం అని నిరూపితమైంది అని అన్నారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి.రవి,వెంకన్న, కళ్లెం శేష్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య స్ఫూర్తితో వన మహోత్సవాన్ని విజయవంతం చెయ్యాలి...

## .వనజీవి జీవిత చరిత్రను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:
ఖమ్మం రూరల్‌పర్యావరణ పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసి,చివరి శ్వాస వరకు అవిశ్రాంతంగా కోట్ల మొక్కలు నాటిన పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని రెవెన్యూ,హౌసింగ్,సమాచార,పౌరసంబంధాల శాఖ మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. “విత్తనం నుండి మహావృక్షంగా... వనజీవి జీవితం” పేరుతో యువ రచయిత నరేష్ జిల్లా రచించిన దరిపల్లి రామయ్య జీవిత చరిత్రను హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి నివాసం వద్ద మంత్రి పొంగులేటి శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అత్యంత సాధారణ కుటుంబంలో పుట్టినా,సేవా దృక్పథంతో పచ్చని పుడమి కోసం విశేషమైన సేవలు అందించిన రామయ్య తెలంగాణ రాష్ట్రానికి,ఖమ్మం జిల్లాకు గర్వకారణమని కొనియాడారు.భావి తరాలకు ప్రేరణగా నిలిచే విధంగా వనజీవి రామయ్య జీవితాన్ని పుస్తక రూపంలో తీసుకు వచ్చిన నరేష్ జిల్లాను మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బాలరాం నాయక్,డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్,రచయిత జిల్లా నరేష్,వాస్విక్ ఫౌండేషన్ నిడిగొండ నరేష్ కుమార్,నూకల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శవానికి దహన సంస్కారం చేసిన అన్నం సేవా ఫౌండేషన్



ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):
అన్నం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గుర్తుతెలియని 40 సంవత్సరాల మగ వ్యక్తి అనారోగ్యంతో రోడ్డు వెంట పడి ఉండగా గుర్తించిన పోలీసులు మెరుగైన వైద్య చికిత్స కొరకు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు పంపించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహం కొరకు ఎవరూ రానందున మృతదేహాన్ని అంత్యక్రియలు చేయమని ఇల్లెందు పోలీసుల సమాచారం మేరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం సేవా ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని ఇల్లెందు పోలీసులు ఖమ్మం వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఖమ్మం నగరంలోని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దహన సంస్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నం సేవా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఇల్లందు డీఎస్పీ చంద్ర భాను విచారణ

**-బాధితుల నుంచి వివరాల సేకరణ**
**-నివేదికను జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు పంపుతామన్నా డీఎస్పీ**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** తమను కులం పేరుతో గ్రామంలోని వ్యక్తులు దూషించారని జూలూరు పాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన భూక్య రజిని జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించారు. రజిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశాలతో శనివారం ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్ర భాను వెంగన్నపాలెం గ్రామంలోని భూక్య రజిని ఇంటి వద్ద విచారణ చేపట్టారు. విచారణలో రజని తో పాటు మరీ కొందరి నుంచి వివరాలను సేకరించారు. ఓ విషయమై కొందరు వ్యక్తులు తమను అకారణంగా కులం పేరుతో దూషించారని, మహిళ అని చూడకుండా దుర్భాషలాడారని డీఎస్పీ చంద్ర భానుతో రజిని తెలిపారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆదేశాలతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై బాధితురాలు రజిని ఇంటి వద్ద విచారణ చేపట్టడం జరిగిందని, ఆమె వద్ద నుంచి వివరాలు సేకరించి, నివేదికను జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు పంపించడం జరుగుతుందని డిఎస్పి చంద్ర భాను పేర్కొన్నారు.

# రాయల చంద్రశేఖర్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

**-సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ధర్మ**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభను జయప్రదం చేయ్యాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి భానోత్ ధర్మ పిలుపునిచ్చారు. రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభకు సంబంధించిన గోడ పత్రికలను శనివారం మండలంలోని అన్నారుపాడు గ్రామంలో ఆవిష్కరించారు. రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16న ఇల్లందులో స్మారక స్థూపావిష్కరణ,ప్రదర్శన,వర్ధంతి సభ ను నిర్వహించడం జరుగుతుందని ధర్మ పేర్కొన్నారు.చంద్రశేఖర్ కుటుంబం కమ్యూనిస్టు ఉద్యమ నేపథ్యంతో సాగిందని,విద్యార్థి దశ నుంచే విప్లవ రాజకీయాలకు ప్రభావితుడయ్యాడని,నక్సల్ బరీ,శ్రీకాకుళ పోరాటాలకు ఆకర్షితుడై రవన్న స్ఫూర్తితో విప్లవోద్యమంలో చంద్రశేఖర్ పనిచేశాడని తెలిపారు. ఇంటర్ చదువులోనే పీడీ ఎస్ యు లో పని చేశాడని,కళాశాల విద్యార్థి సంఘం జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యాడని తెలిపారు.నాటి ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించడంతో అజ్ఞాతంలోకి వెళ్ళి పశ్చిమ గోదావరి, అశ్వాపురం, మణుగూరు ప్రాంతంలో పనిచేశాడని, ఎమర్జెన్సీ అనంతరం రైతు కూలీ సంఘం, పార్టీ లీగల్ నాయకునిగా పనిచేశారని, ఇల్లందు,వరంగల్ ప్రాంత ఉద్యమంలో ఎక్కువ కాలం ముఖ్య కార్యకర్తగా పనిచేశాడని ధర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు తోటకూరి నరేష్, బానోతు ధన్వంతరావు, శాఖ కార్యదర్శి బానోతు ఈరు, పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి జగదీష్, నాయకులు దశరథ్, సేవ్య,కిషన్, గుగులోతు ఈరు,హెూబా, వీరియా తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా జరిగిన ఎన్నికల ప్రక్రియ మరియు ఇన్వెస్టర్ సెర్మని







**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను నాలుగు రంగుల పేర్లతో అనగా చత్రపతి శివాజీ బ్లూ హౌస్, రాజరాజ నరేంద్ర గ్రీన్ హౌస్, శ్రీకృష్ణదేవరాయ రెడ్హౌస్, గణపతి దేవా ఎల్లో హౌస్ లాగా విభజిస్తారని ఈ ఈ హౌస్లలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు వారి హౌస్ లకు సంబంధించి లీడర్స్ ,కో - లీడర్స్, ట్రెజరర్ మొదలైన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ తోటి విద్యార్థుల నుండి ఎంపిక చేసుకుంటారు. ఈ ఎంపిక ప్రక్రియ మాక్ పోలింగ్ లాగా నిర్వహిస్తామని ఇందులో ఆయా బాధ్యతలను స్వీకరించడానికి ముందుకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థుల చేత ముందుగా నామినేషన్ ప్రక్రియ ఆ తర్వాత ఎన్నికల గుర్తు కేటాయింపు ఆపైన ప్రచారం ఇది పూర్తయిన తర్వాత ఎన్నికల ప్రక్రియ





ఈ రకంగా ఒక ఎన్నిక ఏ విధంగా జరుగుతుందో విద్యార్థుల్లో అవగాహన తీసుకొస్తామని అన్నారు. ఎన్నికైన విద్యార్థు లు తమ తమ బాధ్యతల్లో సంవత్సరమంతా కొనసాగుతారని అన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు ఇన్వెస్టర్ సెర్మనీ ద్వారా వారి వారి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఎన్నికల ప్రక్రియను పోలి ఉండడం మూలంగా విద్యార్థిని విద్యార్థులు ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# రేణుక చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన గోచికొండ దంపతులు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా రాష్ట్ర మహిళ కాంగ్రెస్ సంఘం ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి, తాండూర్ ఫోర్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టియుసి) ప్రధాన కార్యదర్శి గోచికొండ సత్యనారాయణ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో చౌదరి దంపతులను సత్కరించిన అనంతరం ఇల్లందులోని పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. కొత్త బొగ్గు గనులతో ఇల్లందుకు పునర్ వైభవాన్ని తీసుకురావాలని వారు ఆమెను కోరారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో పాల వాగు సమీపంలో ఎర్రమ్మ గుడి వద్ద మణుగూరు నుండి కొత్తగూడెం వైపు వెళుతున్న కారు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో వాహనం నడుపుతున్న పాల్వంచ మండలం చెందిన పాండురం గాపురం గ్రామానికి చెందిన గంగిరెడ్డి వెంకటరెడ్డికి బలమైన గాయం కావడంతో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వెంకటరెడ్డి మృతి చెందాడు. బంధువుల ఫిర్యాదు మేరకు అశ్వాపురం సిఐ కూడా అశోక్ రెడ్డి కేస్ దర్యాప్ చేస్తున్నారు.

# రేగా కాంతారావును పరామర్శించిన దిండిగల బృందం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** మాజీ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగాకాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ ఇటీవలమృతి చెందడంతో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ శనివారం తన బృందంతో వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్ రంగనాథ్, మాది కౌన్సిలర్ జేకే శ్రీను,బావుసింగ్, మాజీ ఆత్మకమిటి చైర్మన్ ఘాజీ బాబా, కో ఆప్షన్ మెంబర్, జబ్బార్, వీరస్వామి, చాంద్ పాషా,లలిత్ కుమార్ పాసి,వసంత్, సుందరగిరి శ్రీను, ఉపేందర్, సనా రాజేష్, శివ, ఎద్ల శ్రీనివాస్, మణుగూరు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపి కొండా విశ్వేశ్వరరెడ్డి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి



వైరాసూర్యమేజర్ న్యూస్‌:- తెలంగాణ రాష్ట్రంలో వరి సాగు అవసరం లేదు, యూరియా వినియోగం వద్దు అని బహిరంగ ప్రకటన చేసిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి వ్యాఖ్యలు గర్హనీయం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు అన్నారు, వైరా బ్రాహ్మణపల్లి, గండగలపాడు గ్రామం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సులు నిర్వహించారు,తొలిత వైరా రిజర్వాయర్ రూప శిల్పి మీర్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా రాంబాబు, చలపతిరావు మాట్లాడుతూ దేశంలో వరి ఉత్పత్తి లో నెంబర్ వన్ స్థానం లో తెలంగాణ రాష్ట్రం ఉందని, ఇతర రాష్ట్రాల కు, విదేశీ ఎగుమతులు కు సహకారం అందించాల్సిన కేంద్ర లో అధికారం లో ఉన్న బిజెపి పార్లమెంటు సభ్యుడు వరి సాగు పై అసహనం వ్యక్తం చేయడం తోపాటు ఆహారం లేక ఎవరు చావడం లేదు అని పేర్కొన్నారు అని అన్నారు, మిర్చి, పత్తి పంట పెట్టుబడులు పెరిగి గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్నారు అని అందుకే స్వల్ప కాలంలో తక్కువ పెట్టుబడి తో వరి ధాన్యం పండించే అవకాశం ఉండటం, మద్దతు ధర కు ప్రభుత్వ కొనుగోలు ప్రక్రియ కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉండటం, ఉచిత విద్యుత్ పథకం తో వరి సాగు విస్తీర్ణం పెరిగిందని దిగుబడులు కూడా ఆశించిన మేరకు ఉండటంతో రైతులు వరి సాగు వైపు ఉన్నారు అని అలాంటిది కొండా విశ్వేశ్వరరెడ్డి వరి రైతులు ఆత్మ అభిమానం దెబ్బ తినే విధంగా మాట్లాడడం తగదని వరి పంట సాగు పైన చేసిన వాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, అమెరికా, భారత్ వాణిజ్య ఒప్పందాల్లో వ్యవసాయ రంగం మినహాయింపు ఇవ్వాలని అందుకు భారత ప్రభుత్వం అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివరావు, పైడిపల్లి నాగేశ్వరరావు, ఇమ్మడి వీరభద్రం, నారికొండ అమరేంద్ర, పల్లె బోయిన కృష్ణ, సంక్రాంతి నర్సయ్య, యనమద్ది రామ కృష్ణ, కామినేని రవి, చిత్తారు మురళి, సైదా, సైదులు, కోటేశ్వరరావు, కొండల రావు, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని మర్యాదపూర్వకంగా కలిసిన జాలె శ్రీను యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



హైదరాబాద్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో లో బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా పదవి బాధ్యత లు తీసుకున్న తర్వాత, నరసరాజు రామచంద్రరావు గారికి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీను యాదవ్ అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర అధ్యక్షులను కలిసిన ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలె శ్రీను యాదవ్ మాట్లాడుతూ విద్యావేత్త న్యాయవాది వ్యాసకర్త రచయిత ఆయన అందరికీ అపరిచితుడు ఎమ్మెల్సీ పదవులో ఉన్న లేకపోయినా ఆయన అందరి నోటా ఎమ్మెల్సీ రాంచందర్రావు గానే పిలవబడుతున్నారు విద్యార్థి దశలోనే ఏబీవీపీలో చేరి క్రియాశీలకంగా పని చేశారు అనంతరం పార్టీలో పలు పదవులు అలంకరించారు భారత జనతా యువమోర్చాకు తొలి రాష్ట్ర కార్యదర్శిగా గుర్తింపు పొందారు భారత జనతా పార్టీకి లీగల్ సెల్ కన్వీనర్ గా జాతీయ శాఖకు జాయింట్ కన్వీనర్ గా ఉన్నారు టెలివిజన్ చర్చా కార్యక్రమంలో చాలా హుందాతనంగా సమస్యల మీద చర్చించి అందరి మన్నులను చూరగొన్నారు 2009లో ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ జిల్లాల నుండి ఎన్నికయ్యారు తిరిగా 2015లో కూడా అదే స్థానంలో విజయం వరించింది అలాగే వారి వ్యాసాలు రాజకీయ నాయకులకు ఎంతో సమాచారం అందించే విధంగా కూడా ఉంటాయి రాష్ట్ర మరియు జిల్లా పార్టీ చూచనలతో,రాబోవు రోజులలో రాష్ట్ర ప్రభుత్వం వ్యాపల్యాలను ప్రజలముందు ఎండాకాడుతూ, స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం దిశగా పనిచేయాలని కార్యకర్తలకు తెలిచేయటం జరిగింది,

# వ్యవసాయ కార్మికుల హక్కుల పరిరక్షణకై ఉద్యమిద్దాం

**-8 కోట్ల కూలీలను ఉపాధికి దూరం చేసిన బిజెపి**
**-వ్యకాస మండల, డివిజన్ మహాసభలను సన్నద్ధం కావాలి**
**-ప్రజా ఉద్యమాల్లో కూలీలు భాగస్వామం కావాలి**
**-వ్యవసాయ కార్మిక సంఘంజిల్లాకార్యదర్శిపొన్నంవెంకటేశ్వరరావు**



**వైరాసూర్యమేజర్ న్యూస్‌:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన నాటి నుండి ఉపాధి హామీ పథకాన్ని తూట్లు పొడుస్తూ సంవత్సరం, సంవత్సరం నిధులు తగ్గించుకుంటూ రైతు కూలీలకు ఆర్థికంగా అన్యాయం చేస్తున్నారని, ఉపాధి చట్టాల పరిరక్షణ కోసం వ్యవసాయ కార్మికులు రైతు కూలీలందరూ ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం వైరా నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం వైరా పట్టణంలోని బోడేపూడి భవనంలో వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం-2005ను వామపక్ష ఎంపీల మద్దతుతో, వ్యవసాయ కూలీల పోరాటాలతో చట్టం సాధించుకోవడం జరిగిందని గుర్తు చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో పార్లమెంటులో ఉపాధి హామీ చట్టం ఆమోదించబడిందని, ఆనాడు ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించి సంవత్సరానికి 100 రోజులు పని కల్పించే విధంగా అమలు చేశారని తెలిపారు. కానీ నేడు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంవత్సరం, సంవత్సరం క్రమంగా బడ్జెట్ తగ్గిస్తూ 2025 సంవత్సరానికి గాను కేవలం 69 వేల కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి క్రమంగా నిధులు తగ్గించడం ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో జాబు కార్డు ఉన్న రైతు కూలీలు ఉపాధికి దూరం అవుతున్నారని, పని దినాలు తగ్గిపోతున్నాయని, 8 కోట్ల మంది కూలీలు ఉపాధికి దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా జాతీయ ఆదాయానికి కూడా జిడిపి తగ్గుతున్నదని, కీలకంగా గ్రామీణ ప్రాంతంలో వస్తువు వినియోగం జరగాలంటే దేశంలో 40 కోట్ల మంది ఉన్న వ్యవసాయ కూలీలకు పని కల్పించాలని అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పనకు బడ్జెట్ కేటాయించని బిజెపి ప్రభుత్వం మరోవైపు కార్పొరేట్ శక్తులకు, సంపన్న వర్గాలకు రాయితీలు ఇస్తూ దేశ సంపదను కట్టబెడుతున్నారని, సంపన్నులు కట్టవలసిన పనులను రద్దు చేయడం, ప్రభుత్వానికి ఆదాయం వచ్చే పరిశ్రమలను ప్రైవేటీకరించడం, కార్పొరేట్ సంస్థలకు మద్దతు ఇస్తూ నేడు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామ గ్రామాన నిర్వహించే చైతన్యవంతమైన పోరాటంలో ప్రజలు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీలు వేయాలని, మండలం, డివిజన్ మహాసభలను సన్నద్ధం కావాలని, గ్రామ స్థాయిలో కార్యకర్తలను తయారు చేయాలని, రాబోయే కాలంలో విస్తృతంగా నిర్వహించే ప్రజా ఉద్యమాలలో వ్యవసాయ కూలీలను కీలకంగా భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రా శ్రీనివాసరావు, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ, తూము సుధాకర్, గుమ్మా నరసింహారావు, బదావత్ శ్రీనివాసరావు, రామచంద్రయ్య, ప్రసాద్, జాన్ పాపయ్య, పోడు గిరిజన నాయకురాలు అరుణ, సిఐటియూ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, చెరుకుమల్లి కుటుంబరావు, బాజోజు రమణ, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు మంచి లాభదాయకం

**-డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్, ఉధ్యాన పట్టు పరిశ్రమ డైరెక్టర్ ముత్యాలు**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**





ఆయిల్ ఫామ్ తోటలు సాగు లాభదాయకమని, ఎంతో మేలు చేస్తుందని, పంటలను ప్రోత్సహించే భాగంగా తెలంగాణ ప్రభుత్వం 80% సబ్సిడీతో మొక్కలను సరఫరా చేస్తుందని, సాగుకు సంబంధించి డ్రిప్ పరికరాలను రాయితీపై సరఫరా చేస్తుందని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పట్టు ఉద్యాన పరిశ్రమ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు, ఉద్యాన శాఖా ధికారి ఆకుల వేణు, జంగారెడ్డిగూడెం గూడెం కు చెందిన పామాయిలు సాగు ప్రముఖ రైతు గొర్రె శేఖర్ బాబుతెలిపారు కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కు సంబంధించిన వ్యవసాయ భూమిలో "ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం " క్రింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెల వాడకం విపరీతంగా ఉందని, దానిలో పామాయిలు ఎక్కువగా వాడుతున్నారని, దేశంలో కోటి ఎకరాలలో పంటల సాగు అవసరమని, కానీ కేవలం 7 లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటివరకు సాగు అవుతుందని, ఇంకా 93 లక్షల ఎకరాల్లో పంటలు పండించినా సరిపోదని, 70 శాతం నూనెలు ఇతర దేశాల నుండి దిగుబతి చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని, మన తెలంగాణలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని, సంప్రదాయ పంటలు కాకుండా కూరగాయలు పండ్లు మల్బరీ సాగు లాంటి పంటలను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని, మన రాష్ట్రంలో 30 ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఎకరానికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి చేయడానికి, రైతులకు ఏది లాభం అనుకుంటే, దానిని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు ఆకుల వేణు, ఏఈఓ తారా దేవి, ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు తెలిపారు. కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కు సంబంధించిన వ్యవసాయ భూమిలో "ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం " క్రింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెల వాడకం విపరీతంగా ఉందని, దానిలో పామాయిలు ఎక్కువగా వాడుతున్నారని, దేశంలో కోటి ఎకరాలలో పంటల సాగు అవసరమని, కానీ కేవలం 7 లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటివరకు సాగు అవుతుందని, ఇంకా 93 లక్షల ఎకరాల్లో పంటలు పండించినా సరిపోదని, 70 శాతం నూనెలు ఇతర దేశాల నుండి దిగుబతి చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని, మన తెలంగాణలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని, సంప్రదాయ పంటలు కాకుండా కూరగాయలు పండ్లు మల్బరీ సాగు లాంటి పంటలను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని, మన రాష్ట్రంలో 30 ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఎకరానికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి చేయడానికి, రైతులకు ఏది లాభం అనుకుంటే, దానిని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తారా దేవి, ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం

**- వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ అధ్యక్షులుగా గాయం తిరుపతిరావు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి, మండలంలో లంకపల్లి సుందరయ్య కాలనీ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాల్గవ మండల మహాసభ గాయం తిరుపతి రావు రాజినేని మంగమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూసమాజం మారాలంటే, వర్గ పోరాటాల ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. అందుకే వర్గ పోరాటాల మార్గాన్ని వ్యవసాయ కూలీలు పోడు సాగుదారులు కార్యకర్తలు నాయకులు ఎంచుకోవాలని అన్నారు. దేశంలో జనతా ప్రజాస్వామ్య విప్లవాన్ని నిర్మించాలని, దానికి వ్యవసాయ కార్మికులు ఇరుసుగా పని చేయాలని కార్మికుల నాయకత్వం వహించి వర్గ పోరాటం చేయాలని అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఫారెస్ట్ అధికారులు వేధింపులు ఆపాలని పోడు రైతులకు, బడుగు బలహీన వర్గాలకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. భూమిలేని ఒంటరి మహిళలు వికలాంగులు, పేదలకు మొదటి ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ చలమాల విఠల్రావు రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి ఈ







సమావేశంలో సంఘం నాయకులు చిరంజీవి సండే సత్యం మిట్టపల్లి నాగమణి సనం దన్ రావు తదితరులు పాల్గొన్నారు . తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిగా గాయం తిరుపతిరావు, కార్యదర్శిగా చెమట విశ్వనాథంలు తిరిగి ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఉపాధ్యక్షులుగా తడికమల చిరంజీవి, సహాయ కార్యదర్శిగా రాజనేని మంగమ్మ, సవలం విజయ్ కుమారి, కుంజా రాములు, ఆదినారాయణ, జొన్నలగడ్డ రమణయ్య, సరసమ్మ, బుచ్చయ్య, చిలక రమణ, గుండెబోయిన చంద్రయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ప్రజా పాలనతోనే పేదవాని సొంతింటి కల సాధ్యం!

**- ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య**



**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**

నిరుపేదల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపుతుం దని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు కామేపల్లి మండలంలో పలు గ్రామాల్లోఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలకు అవసరాలు తీర్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అన్ని రంగాల్లో దివాలా తీయించారని చివరకు కృష్ణ, గోదావరి జలాల్లో వాటాను కూడా ఆంధ్ర రాష్ట్రానికి తాకట్టు పెట్టారని ఆరోపించారు. అందిన కాడికి రాష్ట్ర సంపదను దోచుకు తిన్నారని విమర్శించారు. అలాంటివారు మళ్లీ నీతులు చెప్తున్నారని దాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఎన్నికల్లో తాము ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామని అందులో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా నెరవేరుస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ప్రజలకు చేసిన మేలు ఒక్కటి కూడా లేదని అన్నారు.

అభివృద్ధి విషయంలో అన్ని పార్టీలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి. మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి. నల్లమోతు లక్ష్మయ్య కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు. కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు . కిసాన్ సెల్ అధ్యక్షులు ఉరుకులు సైదులు. మార్కెట్ కమిటీ డైరెక్టర్, బావ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

---

# సమసమాజ స్థాపనే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**-సిపిఐ మండల మహాసభలో పార్టీ సీనియర్ కార్యకర్తలకు సన్మానం**
**-పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు చావా వెంకటేశ్వరరావు, కొక్కిరేణి గ్రామ మొట్టమొదటి సర్పంచ్ గుగ్గిళ్ళ వీరయ్య మరియు పార్టీలో పని చేస్తూ వీరమరణం పొందిన నాయకులకు లకు సంతాపం**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

సమసమాజ స్థాపనే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం తిరుమలా యపాలెం మండలం మహాసభ ను కొక్కిరేణి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండు నుంచి సభ వేదిక వరకు వరకు సీపీఐ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన మహాసభకు సీపీఐ మండల కార్యదర్శి బత్తుల రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు ఆర్థిక సమానతలు పెరిగిపోతున్నాయని, కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం అంబాని, అదానీలకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నామని మండిపడ్డారు. ముఖ్యంగా పేదలకు ఇళ్లస్థలాలు మరియు ఇండ్ల పంపిణీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి, నాలుగు లేబర్ కోడ్ ను




రద్దు చేయాలి అన్నారు. అనంతరం నూతన కమిటీనిఎన్నుకున్నారు. తిరుమలాయపాలెం నూతన కమిటీ సీపీఐ మండల కార్యదర్శి గా వరుసగా నాలుగోసారి బత్తుల రాధాకృష్ణ, సహాయ కార్యదర్శిగా చీమ రామకృష్ణ, భూక్య విజయ్, గుంతేటి మాధవ్, లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ ఎండి మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, గిరిజన సంఘం అధ్యక్షులు రామ్మూర్తి, రూరల్ మాజీ ఎంపీపీ పగిళ్ల వీరభద్రం, సిపిఐ పార్టీ సీనియర్ కార్యకర్త పల్లెల పెద్ద రాములు, మాజీ ఎంపీటీసీ సభ్యులు సోమనపల్లి కమలమ్మ, రైతు విభాగం అధ్యక్షులు చావా వెంకట్రావు జిల్లా కౌన్సిల్ సభ్యులు దంతాల బాలరాజు,పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస రుణాలివ్వాలి

**-సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి, -కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్ డిమాండ్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రాజీవ్ యువ వికాస పథకం క్రింద రుణాలివ్వాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలనీ కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపాటి మనోహర్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పిట్టల రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్నెస్పీ క్యాంప్ లోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో జరిగిన జిల్లాస్థాయి సామాజిక శిక్షణా తరగతులలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు అర్హులకు కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించి నిజమైన పేదలకు అన్యాయం చేస్తున్నారని వారు విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు జిల్లాలోని పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లపై మరొకసారి అధికారులు సర్వే చేసి అర్హులైన



పేదలకు ఇవ్వాలని ప్రభుత్వం వారు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ పీఠిక లోని మౌళిక విషయాలైన సెక్యులర్, సోషలిజం పదాలను తొలగింపుకు కుట్రలు పన్నుతున్నారని దుయ్యబట్టారు. రెండు రోజుల పాటు ఖమ్మంలో జరిగిన కెవిపిఎస్ జిల్లా






సామాజిక శిక్షణా తరగతులకు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ క్లాసులలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, కొమ్ము శ్రీను, కర్లకుంట నరేష్, పగిడి కత్తుల నాగేశ్వరరావు, కొలికపోగు సర్వేశ్వరరావు, నోముల పుల్లయ్య, చెరుకు పల్లి వీరభద్రం, లత, నందిపాటి పావని, ఏపూరి వర కుమార్, పగిడిపల్లి వెంకట్రావు, మేడి బిక్షం, సద్గుర్తి సంజీవరావు, కట్టకూరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ వ్యతిరేక దీక్షకు జనసేన పార్టీ మద్దతు..

### బంకు నిర్మాణం ఆపాలని డిమాండ్..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ ఆవరణంలో నిర్మాణం చేపడుతున్న పెట్రోల్ బంక్ ను ఆపాలని స్థానిక యువకులు గత 13 రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మండల జనసేన పార్టీ మద్దతు పలికింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ రహీం మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రభుత్వం నిర్మించిన బస్టాండును ఆర్టీసీ అధికారులు గ్రామపంచాయతీ ప్రజల అనుమతి లేకుండా గ్రామ సభలు నిర్వహించకుండా ప్రైవేటు వ్యక్తులకు పెట్రోల్ బంకు నిర్మాణానికి లీజుకు ఇవ్వడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే బస్టాండ్ నిర్మాణం చేపట్టిన నాటి నుండి సరిగా బస్ సౌకర్యం ప్రయాణికులకు అందించలేని ఆర్టీసీ అధికారులు వారి ఇష్టానుసారంగా నేడు పెట్రోల్ బంక్ నిర్మాణానికి ఎలా లీజుకు ఇచ్చారని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఈ దిశలోనే గత 13 రోజులుగా బస్టాండ్ ఆవరణంలో చేపడుతున్న పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని ఆపివేయాలని స్థానిక యువకులు, పలుకుల సంఘాలు, రాజకీయ నాయకులు, రిలే నిరాహార దీక్షకు మద్దతు పలుకుతూ పెట్రోల్ బంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. మండల కేంద్రంలో బస్టాండ్ లేకుండా చేయాలనే ఉద్దేశంతోనే అధికారులు పెట్రోల్ బంకు లీజుకు ఇచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల మనోభావాలను దెబ్బతీసేలా అధికారుల ధోరణి కొనసాగుతుందని జనసేన నాయకులు సభ్యులు తీవ్రంగా మండిపడ్డారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పట్టించుకోని బస్టాండ్ ఆవరణలో నిర్మాణం చేపడుతున్న పెట్రోల్ బంకు ను ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరి



**కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్) –** రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాజ్యసభ ఎంపీ రేణుక చౌదరి అన్నారు. శనివారం ఆమె కొత్తగూడెంలో పర్యటించారు. దీనిలో భాగంగా భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రైల్వే అధికారులకు సూచించారు. రైల్వే స్టేషన్ నుండి హేమచంద్రపురం వరకు నిర్మించనున్న రోడ్డును పరిశీలించి, రోడ్డు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ప్రజలు పలు సమస్యలపై ఎంపీకి వినతి పత్రాలు ఇచ్చారు. ఎంజీ రోడ్డు లోని రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సిపిఐ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ విధించవద్దు

### భూక్యా రమేష్

### జీఎంకి వినతి పత్రం అందజేసిన సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ విధించవద్దని, న్యాయబద్ధంగా దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట్ కార్మికుల ను ఇబ్బందులకు గురి చేసే కాంట్రాక్టర్స్ పై చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్యా రమేష్ పేర్కొన్నారు. శనివారం సింగరేణి సివిల్ జీఎం కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన అనంతరం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అఖిల భారత కార్మిక సంఘాలు నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ప్రధాన డిమాండ్ తో సమ్మెలోకి దిగిన దేశవ్యాప్త కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు కూడా ఈ సమ్మెలో పాల్గొని తమ నిరసనను స్వచ్ఛందంగా తెలియజేశారనీ, చట్టబద్ధంగా సింగరేణి యాజమాన్యానికి సంబంధిత అధికారులకు 14 రోజుల ముందు సమ్మె నోటీసులు అందజేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగా ఈనెల 9న జరిగిన సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల కు జీతం చెల్లించకుండా ఒక్కరోజు జీతాన్ని కట్ చేసి కాంట్రాక్టర్లు ఇబ్బందుల పాలు చేసే అవకాశం ఉందని వారన్నారు. సింగరేణి యాజమాన్యం రూల్స్ ప్రకారం లేబర్ చట్టం ప్రకారం నో వర్క్ నో పే పద్ధతిని పాటించి చట్టబద్ధమైన సమ్మెలో పాల్గొన్న కార్మికులకు ఆరోజు కూడా జీతం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా కొత్తగూడెం సివిల్ జీఎం కార్యాలయంలో సిఐటియు నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు గూగులోత్ సక్రాం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేట్ కాన్వేయన్స్ డ్రైవర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

### ట్రాన్స్ పోర్ట్ జియంకు వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేట్ కాన్వేయన్స్ డ్రైవర్లకు ఉద్యోగ భద్రతను కల్పించాలని, గత అనేక సంవత్సరాల నుండి అనుభవం కలిగి,మెడికల్, యంవిటిసి,సిఎంపిఎఫ్ కలిగి ఉన్నవారికి కొత్తగా వచ్చే కన్వీయన్స్ హెయిర్ వెహికల్స్ పై డ్యూటీలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని,సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్– ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ట్రాన్స్ పోర్ట్ జనరల్ మేనేజర్ ఎం రామనాథం, ఎస్ఇ రామసేసయ్య కు నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబల్యు కిష్టాఫర్ లు మాట్లాడుతూ సింగరేణిలో ప్రస్తుతం నడుస్తున్న ప్రైవేట్ కాన్వేయన్స్ హెయిర్ వెహికల్స్ టెండర్లు అయిపోయినాయన్నారు. కొత్తగా వచ్చే హెూండా సిటీ ప్రైవేట్ కాన్వేయన్స్ వెహికల్స్ లలో పాత వారికే డ్రైవర్స్ గా పనిచేసే అవకాశం కల్పించేట్లుగా సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పాత వారందరినీ డ్యూటీలకు తీసుకునే వరకు కొత్తగా మెడికల్,ఎంవిటిసి, సిఎంపిఎఫ్ చేపించవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే 2023 ఏప్రిల్ నుండి పెండింగ్ లో ఉన్న సీఎంపిఎఫ్ వివరాలను వెంటనే తెలియపరచాలని కోరారు. ఇ%శీ%దుకు ట్రాన్స్ పోర్ట్ జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ ప్రైవేటు కన్వీయన్స్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జే మధు కుమార్, సతీష్ లక్ష్మీనారాయణ, లోకేష్, అరుణ్ కుమార్,శ్రీను, రాజు, చక్రి, ఖాన్, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్న ఉద్యమకారుడు శావిలి శివ శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి ఏలూరు వైపు వెళ్తున్న క్రమంలో వెనకనుంచి లారీ బలంగా గుద్దటంతో అక్కడికక్కడే తుదిశ్వాస విడిచారు. శనివారం మొద్దులగూడెం(గ్రామం)లోని వారి నివాసంలో శివ పార్థివదేహానికి అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పూలదండ వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు జన్మదిన వేడుక

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన మాడుగుల



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మాడుగుల నాగరాజు జన్మదిన వేడుకను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యువకులు ఏర్పాటు చేసిన కేక్ ను నాగరాజు కత్తిరించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను నాగరాజు సోషల్ మీడియా, ఫేస్ బుక్ ఇతర వేదికలలో విస్తృత ప్రచారం చేస్తారని తెలిపారు. పలు సందర్భాలలో ఆపదలో ఉన్న వారికి నాగరాజు,అతని స్నేహితుల సహకారంతొ ఆర్థిక చేయూత నిచ్చేవారని కొనియాడారు. పుట్టినరోజు జరుపుకున్న మాడుగుల నాగరాజు కు ప్రముఖ రాజకీయ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి పవన్, మాడుగుల నరేష్, పోతురాజు నాగరాజు, నాగేశ్వరరావు, బుచ్చిబాబు, సాయి, గణేష్, పవన్,చింటూ, నవీన్, జస్వంత్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో తేనెటీగల పెంపకంపై శిక్షణ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి యాజమాన్యం వారు మహిళలకు తేనె టీగల పెంపకం పై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర వారిచే ఉచిత శిక్షణతో పాటుగా సంబంధిత పరికారాలను ఇచ్చి స్వయం ఉపాధి కల్పించేలా ప్రోత్సహిస్తుందని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశాల మేరకు జీకేఓసి, వీకేఓసి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాలైన కొత్తగూడెం 6,7,8,9 వార్డులకు చెందిన నిర్వాసితులకు, పెనగడప, రామవరం, రుద్రంపూర్, ధన్బాద్, గరీబ్ పేట్, పెనుబల్లి, రాంపూర్, తిప్పనపల్లి, అంబేద్కర్ నగర్, సీతంపేట్, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, వనమా నగర్, ప్రశాంతి నగర్ మహిళాలకు ఉచిత స్వయం ఉపాధిని కల్పించేందుకు తేనెటీగల పెంపకంలో శిక్షణతో పాటుగా సంబంధిత పరికరాలను కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఆసక్తి కలిగిన పై గ్రామాలలోని మహిళాలు తమ దరఖాస్తులను కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ లో ఈనెల16 తేదీ లోపు అందజేయాలని తెలియజేశారు. తెలిపిన గ్రామాలలోని ఆసక్తి గల మహిళాలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని స్వయం ఉపాధి పొంది లబ్ది పొందాలని కోరారు.